**SET-1**

**X 01T & 02T**

# సంగ్రహణాత్మక మదింపు -1(2021)

## ప్రథమభాష - తెలుగు

## పేపర్ -1 & 2

**తరగతి: 10** **(గరిష్ఠ మార్కులు: 100 )** **సమయం: 3.15 ని॥**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3గం॥ సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే బుక్‌లెట్ రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

---

### విభాగము-I

**I. అవగాహన - ప్రతిస్పందన - (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.** **1×8=8 మా ॥**

"ఆ-యేమీ? యొక రాణి వాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా? యే హైందవుడై న నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే?
మా యాజ్ఞన్ గమనింపవో? జయమదోన్మాదంబునన్ నీ
యాయుస్సూత్రము లీవ త్రుంచుకొనెదో? యౌద్ధత్య మోర్వన్ జుమీ"

(లేదా)

అనవుడు నల్లనవ్వి కమలాననట్లును, లెస్సగాక, యో
మునివర! నీవు శిష్యముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థుని కృప పేర్మిందఅంతిథుల్ చనుదెంచిన గ్రామధేనువుం
బనిగొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**2. క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.**

**1×8=8 మా ॥**

కరిరాజున్ బిసతంతు ..................................................
..............................................................................
..............................................................................
.................................................. సుధాధారానుకారోక్తులన్

(లేదా)

**[ Turn Over**

తన చూపంబుధి మీద జాచి ..........................................................

..........................................................................

..........................................................................

................................................ లంఘించుచోన్

**3. రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుసక్రమంలో రాయండి.** **8 మా ॥**

అ) సీత రాముని వెంట వనవాసానికి వెళ్ళడానికి నిశ్చయించుకుంది
ఆ) భరతుడు నంది గ్రామం చేరుకొని, పాదుకులకు పట్టాభిషేకం చేశాడు
ఇ) శ్రీరాముడు తండ్రి మరణవార్త విని విలపించాడు
ఈ) శ్రీ దశరథుడు శ్రీరాముణ్ణి యువరాజును చేయడానికి నిశ్చయించుకున్నాడు.

**4. కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **8 మా ॥**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటరుకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. తన ఓటు హక్కుతో శాసించగల శక్తి ఉంది. పార్లమెంటు, అసెంబ్లీలకు ప్రజా ప్రతినిధులను ఎన్నుకొనే ఎంతో విలువైన ఓటు హక్కు ఓ వజ్రాయుధం. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే పాశుపతాస్త్రంతో శాసించగలిగే హక్కును రాజ్యాంగం కల్పించింది. ప్రతిఏటా కేంద్ర ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజైన జనవరి 25వ తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

**ప్రశ్నలు**

1. భారతదేశంలో ఎవరికి ప్రత్యేక స్థానం ఉంది?
2. ప్రజాప్రతి నిధులను ఎన్నుకునే విలువైన హక్కు ఏది?
3. ఓటు హక్కు ఎన్ని ఏండ్లు నిండిన వారు వినియోగించుకుంటారు?
4. పై పేరాకు శీర్షిక రాయండి?

## విభాగము-II

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (36 మార్కులు)

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3×4=12 మా ॥**

5. డా॥ బోయి భీమన్న గారి గురించి రాయండి?
6. శతక ప్రక్రియ గురించి వివరించండి?
7. లక్ష్మణుడి పాత్ర స్వభావాన్ని రాయండి?

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **3×8 = 24మా॥**

8. కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని, గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి?

(లేదా)

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.

[ Contd... 3rd

9. రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి రాయండి.

(లేదా)

సీతారామ కళ్యాణం గురించి వివరించండి.

10. కరోనా బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మీ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

సెల్‌ఫోన్ వలన కలిగే నష్టాలను కరపత్రరూపంలో రాయండి.

## విభాగము–III

**III. భాషాంశాలు:**

11. "వాడు తాటి చెట్టంత పొడవున్నాడు" ఈ వాక్యంలో అలంకారాన్ని గుర్తించండి. 2 మా॥

12. కింది పద్యపాదానికి గణ విభజన చేసి ఏపద్య పాదమో రాయండి. 2 మా॥

ఉరుగుణవంతుడొడ్లు తన కొండపకారము సేయున

13. కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 1 మా॥

అ) నేత్ర దానం చాలా గొప్పది.

గీత గీసిన పదానికి అర్థాన్ని తెల్పండి

ఆ) నా పుట్టిన రోజున పెద్దల ఆశీర్వాదం తీసుకున్నాను. 1 మా॥

1) శాపం 2. దీవెన 3. సలహా 4. సూచన

గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి

14. అ) పగటికి సూర్యుడు రాజు (గీత గీసిన పదానికి పర్యాయపదం రాయండి) 1 మా॥

ఆ) ధనవంతుడు పసిడి పళ్ళెములో భోజనం చేస్తారు. 1 మా॥

గీత గీసిన పదానికి పర్యాయపదాన్ని గుర్తించి విడిగా రాయండి.

1. స్వర్ణం, వెండి 2. పైడి, కంచు

3. పుత్తడి, బంగారం 4. రాగి, రజతం

15. అ) నాయము గా బతకాలి 1 మా॥

గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి

ఆ) అగ్గి లో చేయి పెడితే కాలుతుంది. 1 మా॥

గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి)

1. ఆకాశం 2. నీరు

3. అగ్ని 4. భూమి

**[ Turn Over**

16. అ) పెద్దల పట్ల గౌరవంగా మెలగాలి. 1 మా॥

గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి.

ఆ) విద్య తోనె వినయం పెరుగుతుంది. 1 మా॥

గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి.

అ) విదియ ఆ) విధ్య ఇ) విద్దె ఈ) ఒజ్జ

17. అ) శ్రీకృష్ణుడు "స్నిగ్ధాంబుద" ఛాయలో వెలుగొందుతాడు 1 మా॥

గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.

18. 'అక్కడ+అక్కడ' సంధి పదాలను కలిపి రాయండి. 1 మా॥

19. "పుస్తకాలు" విద్యార్థులకు మంచిమిత్రులు. 1 మా॥

గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి.

అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) గుణ సంధి

ఇ) లు,ల,న,ల, సంధి ఈ) ఉత్వ సంధి

20. భారతీయుందరూ అన్నదమ్ముల వలె కలసిమెలసి ఉండాలి. 1 మా॥

గీత గీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని రాయండి.

21. ఈరోజు పోటీలో నేను గెలిచిన నగదు నాలుగువందలు 1 మా॥

గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి.

22. కింది పదాలలో నఞ్ తత్పురుష సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1మా॥

అ) భారతదేశం ఆ) మానవ చరిత్ర

ఇ) మూడుకన్నులు ఈ) అసత్యము

23. మా ఉపాధ్యాయుడి ఉపదేశం కనువిప్పు కల్గించింది. 2 మా॥

ఈ వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి.

24. "శ్రీరామరక్ష" ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి 2 మా॥

25. "గుండెలు బరువెక్కడం" ఈ జాతీయం ఏ సందర్భంలో ఉపయోగిస్తారు. 2 మా॥

26. ఆ పరివ్రాజకుడు సెప్పగా విని మిక్కిలి ఖన్నుడనయితిని. 1 మా॥

ఈ వాక్యానికి సరిఅయిన ఆధునిక భాషాపరివర్తనం గుర్తించి రాయండి.

అ) ఆ సన్యాసి చెప్పగా విని బాగా బాధపడ్డాను

ఆ) ఆ సన్యాసి చెప్పగా వనకుండా బాధపడ్డాను

ఇ) ఆ సన్యాసి చెప్పినా వినలేదు

ఈ) ఆ సన్యాసి సెప్పగా బాధపడ్డాను.

27. లత పాఠాన్ని చక్కగా అర్థం చేసుకుంది. 1 మా॥

వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.

28. కింది పదాలలో వ్యతిరేకార్థాన్ని ఇచ్చే క్రియను గుర్తించి రాయండి. 1 మా॥

అ) తిని ఆ) తింటూ ఇ) తినక ఈ) తింటే

29. రాజేష్ పుస్తకం చదివాడు. 1 మా॥

ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.

30. మహాభారతాన్ని నన్నయ రచించాడు. 1 మా॥

ఈ వాక్యం కర్మణి వాక్యంగా ఇలా ఉంటుంది.

మహాభారతం నన్నయ చే ...................... ఖాళీని పూరించండి.

31. "వారందరికి ఏమైంది?" ఇది ఏరకమైన వాక్యమో రాయండి. 1 మా॥

32. "దయచేసి నన్ను కాపాడు" ఇది ఏరకమైన వాక్యమో రాయండి. 1 మా॥

33. "వానలు పడితే పంటలు బాగా పండుతాయి". 1 మా॥

ఇది ఏరకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.

అ) శత్రర్థకం ఆ) విధ్యర్థకం ఇ) చేదర్థకం ఈ) ఆదర్థకం